**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల బుధవారం 22 జనవరి 2025 పేజీలు : 6 వేల : 2.00

## యాడాది పొడుగున రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు




అర్హులకు రేషన్ కార్డులు ఇస్తామని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం కొనసాగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.సోమవారం జీహెచ్ఎంసీ హెడ్డాఫీసులో కమిషనర్ ఇలంబరితి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, డిప్యూటీ మేయర్ శ్రీలతారెడ్డితో కలిసి గ్రేటర్ పరిధిలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పురోగతిపై సమీక్షించారు. మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన వారందరికీ కార్డులు ఇస్తామన్నారు.రేషన్ కార్డుల కోసం ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు వార్డు సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రేషన్ కార్డుల దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఎనిమిదేండ్లలో మార్పులు, చేర్పుల కోసం రెండు లక్షల దరఖాస్తులు వచ్చినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని, వాటిని కూడా పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, అపూర్వ్ చౌహాన్, వెంకన్న, ఉపేందర్ రెడ్డి, రవికిరణ్, అడిషనల్ కమిషనర్ అలివేలు మంగతాయారు, శివకుమార్ నాయుడు పాల్గొన్నారు.

### తెలుగురాష్ట్రాల్లో రెండు రోజుల పాటు భారీగా చలిగాలులు

## జాగ్రత్తగా ఉండాలని ఐఎండీ హెచ్చరికలు




తెలుగు రాష్ట్రాలకు కోల్డ్ అలర్ట్ ఇచ్చారు వాతావరణ శాఖ అధికారులు. రెండు రోజుల పాటు ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.శ్రీలంకకు దిగువన అల్పపీడనం ఏర్పడింది . దీని ప్రభావంతో తమిళనాడువైపు బలమైన గాలులు వీస్తుండటంతో.. తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, లక్షద్వీప్ లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది.దీని ప్రభావంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రం వర్షం పడకపోయినా.. చలి విపరీతంగా పెరుగుతుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని..వీలైనంత వరకు రాత్రిళ్లు ఇళ్ల నుంచి బయటకు రావద్దంటూ సూచించారు. శాటిలైట్ అంచనాల ప్రకారం రెండు రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లోమేఘాలు చాలా తక్కువగా ఉంటాయి. జనవరి 21, 22 తేదీలు పొడి వాతావరణం ఉంటుంది. కానీ తెలుగు రాష్ట్రాల్లో చలి విపరీతంగా పెరుగుతుంది. ఏపీ కంటే తెలంగాణలో చలి మరింత ఎక్కువగా ఉంటుంది. రానున్న రోజుల్లో చలి తీవ్రత కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఏజెన్సీ, అడవి ప్రాంతాల్లో చలి ఎక్కువగా ఉంటుంది. పగటివేళ కంటే రాత్రివేళ తేమ బాగా పెరుగుతుందని..రాత్రిళు చలి నుంచి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐఎండీ తెలిపింది. చలి తీవ్రత కారణంగా తెలంగాణలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాలు, నిర్మల్ జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. పిల్లలు, ముసలివారు, ఆస్తమా బాధితులు ఎక్కువగా జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.గాలివేగం బంగాళాఖాతంలో గంటకు 30కిలోమీటర్లుగా ఉంటుంది. ఏపీలో ఇది గంటకు 14కిలోమీటర్లుగా ఉంటుంది. తెలంగాణలో గంటకు 11కిలోమీటర్లు ఉంటుంది. ప్రస్తుతం గాలులన్నీ శ్రీలంకవైపే వీస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ లో చలి వాతావరణం రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేస్తున్నందున, ముఖ్యంగా హాని కలిగించే జనాభాకు ఆరోగ్య ప్రమాదాలను నివారించడానికి జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## నిజాంపేట్ లో ప్రొటోకాల్ రగడ

### కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య తోపులాట




నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య తోపులాట జరిగింది. సోమవారం ప్రగతినగర్‌లో రూ. 7.89 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ప్రభుత్వ చీఫ్?విప్?పట్నం మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సంబంధించి తమకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని,ప్రొటోకాల్ కూడా పాటించలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. దీంతో అభివృద్ధిని ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు గొడవ చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో ఇరువర్గాలు పోటాపోటీగా నినాదాలు చేస్తూ ఒకరినొకరు తోసుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు కలగజేసుకొని ఇరువర్గాలను అక్కడినుంచి పంపించి వేయడంతో గొడవ సద్దుమణిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేకానంద, మేయర్ నీలారెడ్డి, కమిషనర్ సాహేర్ అలీ, కుత్బుల్లాపూర్ ఇన్ ఛార్జి హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండలో దొంగల ముఠా అరెస్ట్




దొంగల ముఠాను నల్గొండ జిల్లా పోలీసులు అరెస్ట్?చేశారు. సోమవారం తన ఆఫీసులో మీడియా సమావేశంలో డీఎస్పీ శివరాంరెడ్డి వివరాలు తెలిపారు.జిల్లాలోని నాంపల్లి మండలం నామ నాయక్ తండాకు చెందిన కొడావత్ విక్రమ్, మల్లేపల్లి మండలం దంజిరాల్ తండాకు చెందిన వడ్త్య నాగరాజు, మిర్యాలగూడ మండలం కాల్వ తండాకు చెందిన ధనావత్ సందీప్ నాయక్, నారాయణపురం మండలం ముంబాయి తండాకు చెందిన జరుప్లా నవీన్ కుమార్ నలుగురు ముఠాగా ఏర్పడి చోరీలకు పాల్పడుతున్నారు. వీరు రంగారెడ్డి జిల్లా హయత్?నగర్ లోని బంజారా కాలనీలో ఉంటున్నారు. చోరీలతో పాటు గంజాయి అమ్ముతున్నారు. ఎంజీయూ, కామినేని కాలేజీ విద్యార్థులు, అవసరమైన వ్యక్తులకు అమ్మేందుకు ప్లాన్ చేస్తూ.. మద్రాస్ ఫిల్టర్ కాఫీ సెంటర్ వద్ద అనుమానాస్పదంగా కనిపించగా నార్కట్ పల్లి పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. హైదరాబాదులో గంజాయిని కొని.. చోరీ చేసిన బైక్ లపై నార్కట్ పల్లికి వచ్చి అమ్మేందుకు ప్రయత్నించామని నిందితులు విచారణలో ఒప్పుకున్నారు. ఇప్పటికే వివిధ పోలీసు స్టేషన్లలో 50 కేసుల్లో నిందితులుగా ఉండి అరెస్టై జైలుకు వెళ్లొచ్చారు. అయినా ప్రవర్తనలో మార్పు రాక, చెడు వ్యసనాలకు అలవాటు పడి ఈజీగా డబ్బులు సంపాదించాలనే ప్లాన్ చేసి గంజాయి అమ్మేందుకు యత్నిస్తూ పట్టుబడ్డారు. నిందితుల వద్ద 2 కేజీల గంజాయి, 4 బైక్ లు, 1 ట్యాబ్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు రిమాండ్ చేసినట్టు డీఎస్పీ తెలిపారు. నార్కట్ పల్లి సీఐ కె. నాగరాజు, ఎస్ఐ డి. క్రాంతి కుమార్, ఏఎస్ఐ ఆంజనేయులు, సిబ్బందిని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## రియల్ ఎస్టేట్ బ్రోకర్ ను కొట్టిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్



పేదల భూములను ఆక్రమించుకున్నాడని ఆరోపిస్తూ బీజేపీ నేత, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఈరోజు ఓ రియల్ ఎస్టేట్ బ్రోకర్ ను కొట్టారు. ఈ ఘటన మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలో చోటు చేసుకుంది. రియల్ ఎస్టేట్ బ్రోకర్ వైపు కోపంగా దూసుకొచ్చిన ఈటల అతని చెంపపై ఒక్కటి కొట్టారు. ఆ తర్వాత అక్కడే ఉన్న బీజేపీ కార్యకర్తలు కూడా కొంతమంది ఆ బ్రోకర్ పై చేయి చేసుకున్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఏకశిలా నగర్లో ఈటల పర్యటించారు. రియల్ ఎస్టేట్ ఏజెంట్లు తనపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారంటూ ఓ మహిళ ఫిర్యాదు చేసింది. పలువురు బాధితులు కూడా ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఈటల రియాల్టీ బ్రోకర్ పై చేయి చేసుకున్నారు. ఇంటి స్థలాల యజమానులను ఇబ్బంది పెట్టడమేమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జగదాంబ తండ లో గ్రామ సభ....



**గంభీరావుపేట జనవరి 21 మన వార్త (ప్రతినిధి )**గంభీరావుపేటమండల జగదాంబ తండా గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మండల ఎమ్మార్వో భూపతి ఏ ఈ ఓ ,ఏఎంసి చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి డైరెక్టర్ భూక్య విఠల్ మరియు పాక్స్ డైరెక్టర్ రాగుల అంజి రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిశెట్టి తిరుపతి పాల్గొన్నారు, ఈ సందర్భంగా పై అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జగదాంబ తండా గ్రామంలో గ్రామ సభ ముఖ్య ఉద్దేశం జనవరి 26 రోజున రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ పథకాలు కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 భరసో పతకాలపై ప్రజలకు వచ్చే అనుమానాలను నివృత్తి చేశారు ఇట్టి పథకాలు అర్హులైన వారికి కులగణన సర్వే ఆధారంగా దక్కనున్నాయని పేర్కొన్నారు మరియు అర్హులు అయి ఉండి కూడా పథకాలు రానివారు నిరుత్సాహ పడకుండా మళ్లీ గ్రామ పంచాయతీ ఆఫీసులో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించిందని వారన్నారు , ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబానికి పరిమరచ...



**గంభీరావుపేట జనవరి 21 మన వార్త, (ప్రతినిధి )**
సిరిసిల్ల మాజీ ఎమ్మెల్యే కీర్తి ,శే జువ్వడి నర్సింగరావు సతీమణి జువాడి స్వర్ణలత అమ్మ తంగళ్ళపల్లి గ్రామ వాస్తవాలు. ప్రస్తుత ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ మరియు నాస్స కబ్ చైర్మన్ బొంబాయి మరియు కొండూరి గాంధీ రావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పెద్దక్క మరణించినందున హైదరాబాదులోని పంజాగుట్ట స్మశాన వాటికలో అంత్రక్రియలు నిర్వహించిన అనంతరం వారి గృహమునందు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ పార్టీ గంభీరావుపేట మండల శాఖ వెంకటస్వామి గౌడ్ గంభీరావుపేట మాజీ ఎంపిటిసి ఎగదండి స్వామి నర్మల గ్రామ సర్పంచ్ ఎడబోయిన రాజు సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజ్ వీర్ ఉమెన్ రైట్స్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గడ్డి హరీష్ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు సయ్యద్ జుబేర్ బాయ్ రచయిత వేదికల అధ్యక్షులు బారా ధనరాజ్ ,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వహీద్ భాయ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి పరం ప్రేమ్ కుమార్ ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రతి కుటుంబానికి అందిస్తాం



**-ఎలాంటి అభ్యంతరాలు లేకుండా గ్రామసభ ఆమోదం..**
**-ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య..**
**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ఇందిరమ్మ ఇల్లు , రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , రేషన్ కార్డులకు సంబంధించిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందజేయాలని సంకల్పంతో ఈ ప్రజా పాలన ఏర్పాటు చేయడం జరిగిందని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. మంగళవారం రోజు రాజాపేట మండలం కాల్వపల్లిలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావుతో కలసి పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాల క్రింద అర్హులైన లబ్ధిదారులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయానికి యోగ్యం కానీ భూములకు రైతు భరోసా వర్తించదన్నారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఆత్మీయ భరోసా పథకం వర్తింప చేయడం జరుగుతుందన్నారు.దారిద్ర రేఖకు దిగువన ఉన్న అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా అర్హులను గుర్తించడం జరిగిందన్నారు. గ్రామ సభలలో కూడా దరఖాస్తు చేసుకో వచ్చన్నారు. ఇందిరమ్మ ఇల్లు కూడా అర్హులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ పథకాలు వర్తింప చేయడం జరుగుతుందని అన్నారు. వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఎలాంటి అభ్యంతరాలు లేకుండా గ్రామసభ వీటికి ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,మండల ప్రత్యేక శ్యాంసుందర్ , అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**-విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్టు చెప్పిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**
**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**
పాఠశాల ప్రధానోపాధ్యాయునితో పదవ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ క్లాస్ చేపిచ్చిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతి రోజు ఒక గంట పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించలని పాఠశాల ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు. మధ్యాహ్నం భోజన గురుంచి విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థినికి నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు.

# నేషనల్ అచ్చివ్మెంట్ సర్వే లో పాల్గొన్న గంభీ రావుపేట డిగ్రీ విద్యార్థులు



**గంభీరావుపేట జనవరి 21 మన వార్త (ప్రతినిధి )**
గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల చదువుతున్న 36 మంది విద్యార్థులు ఇటీవల భారత కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నేషనల్ అచీవ్మెంట్ సర్వే లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని వివిధ గ్రామాలలో ని పాఠశాలలో విద్యా ప్రామాణికతను తెలుసుకోవడానికి నిర్వహించిన పరీక్షలలో డిగ్రీ విద్యార్థులను ఇన్విజిలేటర్ గా నియమించారు. వీరు తమ సమర్థతతో తమకు అప్పజెప్పిన పనిని సమర్థవంతంగా నిర్వహించారు. వీరికి కళాశాలలో ఎన్ ఎస్ ,స్టేట్ ,,కార్డునేటర్. మనోహర్ రెడ్డి డిస్టిక్ కార్డునేటర్ వెంకటేశ్వర్లు మరియు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి చేత ఒక్కొక్కరికి 3000 రూపాయల చొప్పున గౌరవ వేతనం అందించడం జరిగింది. వీరిని కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక బృందం అభినందించడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాల వలన డిగ్రీ విద్యార్థులకు పాఠశాల విద్యా విధానం మరియు సమాజం పట్ల అవగాహన కలుగుతుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ ఎన్ ఎస్ ఎస్ పిఓ పాక ధర్మపురి ,ఐకు ఏసి ఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు ,టీఎస్ కేసి కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్, డాక్టర్ ఆది విష్ణు వు తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు .

# వీధి కుక్కల నిధులు గోల్ మాల్...



**-ఎన్ని కుక్కలను పట్టి బంధించారు...**
**-ఎన్ని కుక్కలకు ఆపరేషన్ నిర్వహించారరో తెలియని దుస్థితి...**
**-ఒక్కొక్క వీది కుక్కకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ పేరిట దొంగ లెక్కలు...**
**-ఒక్క వీధి కుక్కకు 1400 నుంచి 1500 ల వరకు నిధుల దుర్వినియోగం...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**
వీధి కుక్కల సర్వవిహారం.దినదిన గండంగా మారుతుంది.రోజురోజుకు పట్టణ పరిసర ప్రాంతాలలో వీది కుక్కల బెడదతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరి కొంతమంది ఆసుపత్రి పాలవుతున్నారు. వీది కుక్కల నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ ప్రత్యేక ప్రణాళికను రూపొందించింది. ఈ మేరకు ప్రతి మున్సిపాలిటీలోని వీధి కుక్కలకు టీకాలు వేయటం. భవిష్యత్తులో వాడికి సంతానం కలగకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేపట్టేందుకు ఒక్కొక్క వీధి కుక్కకు 1400 నుంచి 1500 ల వరకు ఖర్చు పెట్టేందుకు నిధులు మంజూరు చేసింది. అదేవిధంగా ప్రతి మున్సిపాలిటీల చైర్మన్లు , సంబంధిత ప్రభుత్వ సిబ్బంది , పశుసంవర్ధక శాఖ అధికారులతో సంప్రదించి వీది కుక్కల బర్త్ కంట్రోల్ కార్యక్రమాన్ని వారి పరిధిలోని ప్రతి వార్డులలో చేపచాల్సి ఉంటుంది. అదేవిధంగా ఏ బి సి రూల్ 17 ప్రకారం వీధి కుక్కల అవయవాలను లెక్కించి ప్రభుత్వానికి నివేదన పంపించాల్సి ఉంటుంది. సెంటర్ ఫర్ యానిమల్ బర్త్ కంట్రోలర్ ప్రివెన్షన్ ఆఫ్ డాగ్ ద్వారా కలిగే కష్టనష్టాలను ప్రతి వార్డులోని ప్రజలకు వివరించి వీధి కుక్కలను పట్టుకొని పోయేముందుగా యాంటీ రేబీస్ ఇంజక్షన్లను ముందస్తుగా ఇస్తూ అనంతరం కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడంతో పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించాల్సి ఉంటుంది.అంతేకాక ప్రజాధనాన్ని శునకాల పేరిట తప్పుడు లెక్కలు చూపిస్తూ నిధులను దుర్వినియోగం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పట్టణ మరియు పరిసర ప్రాంతా ప్రజలు భావిస్తున్నారు. ఎందుకంటే ప్రతి వార్డులలో యధా విధిగా పదుల సంఖ్యలో వీధి కుక్కలు సంచరించడం విశేషం. అప్పుడప్పుడు పెద్దలపై చిన్నారులపై దాడి చేసి కరవడం.భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పందుల పెంపకం దారులకు గతంలో పలుమార్లు నోటీసులు జారీ చేసిన విషయం కూడా అందరికీ తెలిసిందే. గుంపులు గుంపులుగా పందులు పట్టణ వీధులలో తిరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని హెచ్చరించినప్పటికీ ఎవ్వరు పట్టించుకోకపోవడంతో గుంపులు గుంపులుగా వందలాది పందులు వార్డులలో సంచరిస్తున్నాయి. గతంలో ప్రభుత్వం పందుల పెంపకానికి పట్టణానికి మూడు కిలోమీటర్ల వెలుపల ప్రభుత్వ స్థలాలను కేటాయించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ పందుల పెంపకం దారులు వారు పెంచే వందలాది పందులను యధావిధిగా పట్టణ వీధులలో వదిలేస్తున్న మున్సిపల్ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందజేస్తాం



**-తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామ్యేలు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ఇందిరమ్మ ఇల్లు , రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , రేషన్ కార్డులకు సంబంధించిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందజేయడం జరుగుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామ్యేలు అన్నారు. మంగళవారం రోజు మోత్కూర్ మండలం పాలడుగులో నిర్వహించిన ప్రజాపాల గ్రామ సభలో ఎమ్మెల్యే తోపాటు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 26 వరకు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇల్లు వంటి వివిధ పథకాల క్రింద అర్హులను గుర్తించేందుకు గ్రామ సభలో పరిశీలన నిర్వహించడం జరిగిందని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తులు తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని భరోసా ఇచ్చారు. వ్యవసాయ సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా గుర్తించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు. అదేవిధంగా సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఒక్కో విడత 6 వేల రూపాయలు చొప్పున రెండు విడుదలకు 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో నమోదు చేయబడి 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తు సమగ్ర పరిశీలన జరిపి ప్రభుత్వం మార్గదర్శకాలు అనుగుణంగా నిర్ధారించమని తెలిపారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని వారితో పాటు అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని , దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు . అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన దరఖాస్తులు గ్రామ సభల ద్వారా ఆమోదించుకొని , అదనపు కుటుంబ సభ్యులను చేర్చడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గత గ్రామ సభలో ఇళ్ళు లేని వారి నుంచి దరఖాస్తులను స్వీకరించి , క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు.వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభల్లో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఎలాంటి అభ్యంతరాలు లేకుండా గ్రామసభ వీటికి ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి యాదయ్య , స్థానిక అధికారులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు రోజుల ప్రజాపాలన గ్రామ సభను ఆలేరు మండలం మంతపురి గ్రామంలో మంగళవారం రోజు ప్రారంభిచారు. ప్రజాపాలన గ్రామసభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య సంబంధింత అధికారులు పాల్గొన్నారు. ఆలేరు నియోజకవర్గంలో మొదటి రోజు మంతపురి , ఆలేరు పట్టణం 1వ వార్డులో రాజపేట మండలం కాల్వపల్లి గ్రామంలో నిర్వహించే ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వ బోతున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు ఇచ్చారన్నారు. మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు ,ఇందిరమ్మ ఇల్లు , ఆత్మీయ భరోసా ఇస్తామన్నారు. గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి 12 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. మొదటి దశలో సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతో కట్టిస్తామన్నారు. ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలో ఇంకా ఎవరైనా కొత్తగా రేషన్ కార్డుకి , ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామన్నారు. ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయి. ఈ జనవరి 26 కు కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నమన్నారు. ఎలక్షన్లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22 వేల కోట్లతో చేశామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని , మహిళలకు ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నమన్నారు. వంట గ్యాస్ సిలిండర్లు 500 కే ఇస్తున్నామన్నారు. ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన యాదాద్రి జిల్లా కలెక్టర్



**-పిల్లలతో ఏబిసిడిలు చదివించారు..**
**-అంగన్వాడీలో సరుకులను పరిశీలించారు...**
**-అంగన్వాడీ టీచర్ పద్మను సన్మానించి..అభినందించారు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కేంద్రానికి వాష్ రూమ్ మరియు మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీటిని సరఫరా చేయాలని కోరారు.వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అంగన్వాడి సెంటర్ లోని పిల్లల చేత ఏబిసిడిలను చదివించారు. అనంతరం పిల్లల బరువు ఎంత ఉన్నారో పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని అంగన్వాడీ టీచర్ను కోరారు. అనంతరం అంగన్వాడి టీచర్ పద్మాను సన్మానించి అభినందించారు.

## ఆలేరు మండలంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ముందుగా ఆలేరు పట్టణంలోని మాజీ సర్పంచ్ ఎగ్గిడి యాదగిరి సతీమణి మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అలాగే ఆలేరు పట్టణానికి చెందిన తోట సిద్దయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆలేరు మండలం శ్రీనివాస్ పూర్ గ్రామంలో చౌడబోయిన రాజు రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన చౌడ ఆయిలయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియ



**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొన సాగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు స్పష్టం చేశారు. మంగళవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెంలో నిర్వహించిన ప్రజాపాల గ్రామ సభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈనెల 26 వరకు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇండ్ల గురించి కలెక్టర్ గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల క్రింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించడం జరిగిందని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తులు తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని భరోసా కల్పించారు. వ్యవసాయ సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా గుర్తించామన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు. అదేవిధంగా సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఒక్కో విడత 6 వేల రూపాయలు చొప్పున రెండు విడుదలకు 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామస్తులకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు.

## వార్డు సభలు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి



**-లబ్ధిదారులు ఎంపిక పారదర్శకంగా జరపాలి..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 21 ( మన వార్తా ప్రతినిధి)**

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కొరకు జరిపే వార్డు సభలు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు అన్నారు. వార్డులలో జరుగుతున్న వార్డు సభల వద్ద ఆయన ప్రజలతో మాట్లాడుతూ గతంలో ఆర్థిక సామాజిక సర్వే ఆధారంగా ఇల్లు ఇళ్ల స్థలాలు లేని పేదలు మరియు రేషన్ కార్డు లేని వారిని గుర్తించారు అలాంటి వారిని అర్హులుగా ప్రకటించి వాటిపై భిన్నాభిప్రాయాలు ఉంటే వార్డు సభల ద్వారా తెలుసుకోవాలని సూచించారు కానీ లిస్టులో పేరు లేకుండా మళ్లీ ప్రజలతో దరఖాస్తులు తీసుకునే ప్రక్రియ ప్రారంభించారని ఆ దరఖాస్తు తీసుకున్నట్టుగా ప్రజలకు ఏమి రసీదు కూడా ఇవ్వడం లేదని వాటికి జవాబుదారీతనం ఎలా ఉంటుందని ఆయన ప్రశ్నించారు ప్రజల వద్ద నుండి తీసుకునే ప్రతి దరఖాస్తుకు రసీదు ఇవ్వాలని ఈ దరఖాస్తులు పెట్టుకున్న వారికి ఎప్పుడు లబ్ధిదారుల గుర్తిస్తారో కూడా తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. పట్టా ఉన్న వారికే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం నిర్ణయం సరైంది కాదని కొత్తగూడెం మున్సిపాలిటీలో రామవరం మరియు ఇతర ప్రాంతాలలో చాలామందికి పట్టాలు లేవని గత ప్రభుత్వాలు పట్టాలు ఇస్తామని చెప్పి ప్రకటనలకే పరిమితం అయ్యారు తప్ప పట్టాలు ఇవ్వకపోవడం వలన ఇప్పుడు వారందరూ సొంతింటి పథకానికి దూరమయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఎలాంటి షరతులు లేకుండా ఖాళీ స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లబ్ధిదారులు ఎంపిక రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా జరపాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం ఆందోళనకు స్పందించిన అధికారులు వార్డు సభలు వద్ద సిపిఎం నిర్వహించిన ఆందోళనకు అధికారులు స్పందించి ప్రజల వద్ద నుండి తీసుకునే దరఖాస్తులకు రసీదులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ టౌన్ కమిటీ సభ్యులు డి వీరన్న శ్రీను ప్రమోద్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రత నియమాలు పాటించాలి,రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి



**-క్యాలెండర్ ఆవిష్కరణలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్...**

**హసన్ పర్తి (మనవార్తప్రతినిధి) జనవరి 21** :రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలకు అవగాహన కల్పించడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో ఘననీయమైనదని హనుమకొండ డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ పుప్పాల శ్రీనివాస్ అన్నారు. హనుమకొండ జిల్లా ఆర్టీఏ కార్యాలయంలో కమీషనర్ శ్రీనివాస్ మనవార్త దినపత్రిక-2025 నూతన క్యాలండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ. వాహనదారులు భద్రత నియమాలు పాటిస్తూ విధిగా సీట్ బెల్ట్,హెల్మట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపటం.సెల్ ఫోన్ మాట్లాడుతూ వేగంగా నడపడం ద్వారా ఇతరులకు ఇబ్బందులు ఎదురవుతాయనిచెప్పారు.ఈ కార్యక్రమంలో ఏంవిఐ లు కిషోర్ బాబు,రమేష్ రాథోడ్, వేణుగోపాల్,ఏఎంవీఐ లు శ్రావ్య, కీర్తి ఉదయ్, సందేలా రాజు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుగొండలో గ్రామసభలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 21( మన వార్తా ప్రతినిధి)**

చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామంలో ప్రజా పాలన గ్రామసభలో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్న స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ విద్య చందన, గ్రామ ప్రజలు, అధికారులు.

## ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**-స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధం...**
**-డాక్టరేట్ అవార్డు గ్రహీత బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలంగా ప్రకటనలతో కాలయాపన చేస్తుందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు , డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందడానికి రైతు భరోసా , ఇందిరమ్మ ఇల్లు , తెల్ల రేషన్ కార్డులు అంటూ తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి గ్రామ సభల పేరుతో ప్రభుత్వం ముందుకు వస్తుందన్నారు. ప్రతి ఇంటికి 2500 రూపాయలు , కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయల తోపాటు తులం బంగారం , విద్యార్థినిలకు స్కూటీలు , 6 గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసి , స్థానిక ఎన్నికల్లో దిగాలని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు బీసీలకు సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలకు ఫీజు రియంబర్స్మెంట్ అందించకుండా కాలేజీలు మూసేసిన గాని ప్రభుత్వానికి చలనం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన సమాధానం రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారని బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తెలిపారు.

## మంగపేట గ్రామంలో గ్రామ సభను అడ్డుకున్న గ్రామస్తులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 21( మన వార్త ప్రతినిధి )**

సుజాతనగర్ మండలం మంగపేట గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభను అడ్డుకున్న గ్రామస్తులు, తమ పంచాయతీను నూతనంగా ఏర్పాటు చేయనున్న కొత్తగూడెం కార్పొరేషన్ లో కలపొద్దని నినాదాలు, పై అధికారులకు సమస్యను తెలియజేస్తామని తహశీల్దార్ హామీ.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య...**




**హసన్ పర్తి (మనవార్త ప్రతినిధి)జనవరి 21:** అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం నాగారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రజా పాలన గ్రామ సభను నిర్వహించారు.ఈ సభా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. గ్రామపంచాయతీ కార్యాలయం లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, రైతు భరోసా పథకాలకు సంబంధించిన ముసాయిదాను కలెక్టర్ సమక్షంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి చదివి వినిపించారు. ఆయా పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ముసాయిదా ను గ్రామ సభ ఆమోదం పొందిన తరువాత అర్హుల జాబితా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు అందుతాయన్నారు. వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించిన తదుపరి వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అందుతుందన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రభుత్వం అందిస్తుందన్నారు. నాలుగు ప్రభుత్వ పథకాల కోసం ముసాయిదాలో పేర్లు లేనట్లయితే గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డిస్క్ ల వద్ద దరఖాస్తు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నిరంతరంకొనసాగుతుంద న్నారు. ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు గ్రామపంచాయతీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ల వద్ద ప్రజలు పథకాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు సిబ్బంది సహాయ పడాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రజల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా హార్టికల్చర్ అధికారి వెంకటేశ్వర్లు, డీఎల్పీవో గంగ భవాని, ఇంచార్జ్ ఎంపిడీవో కరుణాకర్ రెడ్డి, నాయబ్ తహసీల్దార్ రహీం పాషా,ఏపీవో విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అనంతారంలో ప్రజా పాలన గ్రామసభ



**ఇల్లంతకుంట జనవరి: 21 (మన వార్త ప్రతినిధి)**

ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో గ్రామసభ నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాను గ్రామసభలో ప్రజలకు వివరించడానికి గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో శశికళ,పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి గ్రామ సభలో పాల్గొని అర్హులైన వారి పేర్లను ప్రజలకు స్పష్టంగా వివరించారు.అలాగే దరఖాస్తులు ఇచ్చి అర్హులు కాని వారి పేర్లు దరఖాస్తులు మళ్లీ ఇవ్వాలని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చల్ల నారాయణ,మాజీ ఎంపీటీసీ పుష్పలత గ్రామ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకి విద్యార్థిని ఎంపిక...



**ఇల్లంతకుంట జనవరి: 21 (మన వార్త ప్రతినిధి)**
ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామం ఆదర్శ పాఠశాలలో 9వ,తరగతి చదువుతున్న జి.మైథిలి,ఇటీవల జగిత్యాల జిల్లాలో జరిగిన ఉమ్మడి జిల్లా క్రికెట్ స్థాయి పోటీలలో అత్యున్నత ప్రతిభని కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జి.గంగాధర్ ఒక ప్రకటన తెలిపారు. ఈ నెల. 22,23,24(ఎస్.జి.ఎఫ్)స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో మైథిలి,పాల్గొంటున్నదని వ్యాయామ ఉపాధ్యాయుడు మామిడి శ్రీను,ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ నర్రా శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపాల్ జి.గంగాధర్,ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# బ్యాంకు అధికారులు, సిబ్బంది విధుల్లో జాగ్రత్తలు తీసుకోవాలి



**-డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి...**
**జహీరాబాద్, జనవరి 21 (మన వార్తా):** బ్యాంకు అధికారులు, ఎటిఎం సిబ్బంది విధి నిర్వహణలో తగు మెలకువలు తీసుకోవాలని జహీరాబాద్ డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం బ్యాంకు అధికారులతో, ఎటిఎం లో నగదు జమ చేసే సిబ్బంది తో జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సమావేశం నిర్వహించారు. డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, పట్టణ సిఐ శివలింగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బ్యాంకు అధికారులకు, ఎటిఎం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎటిఎం ల వద్ద సెక్యూరిటీ మెలకువలు, అలారం సిస్టం అవేర్నెస్ గురించి అవగాహన కలిగించారు. అనుమానిత వ్యక్తుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కాశీనాథ్, గ్రామీణ ఎస్ఐ ప్రసాద్ రావు, కోహీర్ ఎస్ఐ సతీష్, తదితర హోదా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు-ట్రాఫిక్ నియమాలపై అవగాహన



**-"ఖాకీ కిడ్స్" వారియర్ కే లక్ష్మీనారాయణ..**
**ఇల్లంతకుంట జనవరి 21(మన వార్త ప్రతినిధి)**
ఇల్లంతకుంట :సైబర్ నేరాల నియంత్రణయే లక్ష్యంగా విద్యార్థి దశ నుండి విద్యార్థులకు సైబర్ నేరలపై,ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కల్పించి సమాజంలోబాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దాడమే లక్ష్యంగా "ఖాకీ కిడ్స్"మని వారియర్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ అన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని శ్రీవాణీ స్కూల్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరగాళ్లు కొంత కొంత మోసలతో ప్రజలను మోసాగిస్తున్నారని,అట్టి మోసాల బారిన ప్రజలు పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రతి పోలీస్ స్టేషన్లలో సైబర్ వారియర్ లను ఎంపిక చేసి వారికి సైబర్ నేరాలు జరుగు విధానం,ట్రాఫిక్ నియమలపై శిక్షణ ఇచ్చి జిల్లాలో ఉన్న అన్ని కళాశాల్లో,పాఠశాలల్లో విద్యార్థులకు ఇంటర్నెట్ దుర్వినియోగం,ఆన్లైన్ మోసాలు,సైబర్ మోసాల భారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి స్కూల్ ప్రిన్సిపాల్ కొయ్యడ సత్యనారాయణ,ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ నియామకం



**గంభీరావుపేట జనవరి 21 మన వార్త( ప్రతినిధి )**
ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, మండల అధ్యక్షులుగా బర్కుటం తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా శనిగరపు నరేష్, ఉపాధ్యక్షులుగా జోగు జగన్, ఇరిగి సందీప్, అక్కి మహిపాల్, కార్య దర్శులుగా ఇరిగి పర్శ రాములు, గద్దల గణేష్, సంయుక్త కార్యదర్శులుగా గుండెల్లి కళ్యాణ్, పంగా బాలరాజు, ప్రచార కార్యదర్శిగా కుడెల్లి భరత్ కుమార్ లను నియమించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు అవునూరి ప్రభాకర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్ పిఎస్ కన్వీనర్ ఎలాగందుల బిక్షపతి, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కనపురం లక్మన్, జిల్లా నాయకులు మంగలి చంద్రమౌళి, ఇరిగి బాను, ఎర్రోళ్ల శంకర్ నాయకులు, అన్ని గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించడంలో యువత పాత్ర కీలకం..



**-ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్...**
**ఇల్లంతకుంట జనవరి: 21 (మన వార్త ప్రతినిధి)**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ సూచనల మేరకు మంగళవారం రోజున ఇల్లంతకుంట పోలీస్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రోడ్ భద్రత అవగాహన నిర్వహించడం జరిగిందని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి తమ ఇంటి సభ్యులకు హెల్మెట్ ధరించి వాహనం నడుపవలెను అని అతి వేగంగా వెళ్లకూడదని మద్యం సేవించి వాహనం నడపకూడదని,మీ కుటుంబ సభ్యులకి చెప్పాలని అన్నారు. అదే విధంగా మైనర్లు వాహనాలు నడుపారదాని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపిల్ దేవరాజం,ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు,పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# 6 గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం కౌన్సిలర్ వరలక్ష్మి కనకయ్య




**-3 వ వార్డులో గ్రామ సభ లో పాల్గొన్న కౌన్సిలర్ వరలక్ష్మి కనకయ్య..**
**-ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి...**
**గజ్వేల్ జనవరి 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు పూర్తిగా విఫలం అయింది అని వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ అన్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోని మూడో వార్డులో ఏర్పాటుచేసిన గ్రామసభలో పాల్గొన్న కౌన్సిలర్ వరలక్ష్మి కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ విచ్చలవిడిగా హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పటూ చేసుకొని ఇప్పుడు 13నెలలు అయినా యే ఒక్క హామీలు పూర్తిగా అమలు చేయడం లేదు. అదే కెసిఆర్ ప్రభుత్వం ప్రజల ప్రక్షానా ఉండి ప్రజలకు ఎంతో ఉపయోగపడే పనులను చేసారు రైతులకు రైతు బందు,రైతు బీమా, నిరంతర విద్యుత్, రైతులకు ఉచిత కరెంట్, సాగు నీరు , తాగు నీరు, ప్రాజెక్టులు, రోడ్డులు, మరియు చెట్లు పెంచడం, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, న్యూట్రిషియాన్ కిట్లు, బతుకమ్మ చీరలు, మైనారిటీ వాళ్లకు బట్టలు, వృద్దులకు పింఛన్లు, వితంతు పింఛలు, వికలాంగుల పింఛన్లు,బీడీ పింఛన్లు, ఒంటరి మహిళాకు పింఛన్లు, డబుల్ బెడ్రూంలు, చెరువుల అభివృద్ధి, కెసిఆర్ కిట్లు, అలాగే 33 జిల్లాలను ఏర్పటూ చేసి జిల్లా కాల్కట్టరేట్లు జిల్లా పోలీస్ ఆపీసులు, ఆఫీసులు కొత్తగా నిర్మాణం చేపట్టారు, ఇలా చెప్పుకొంటూ పోతే ఎన్నో అభివృద్ధి పనులను కెసిఆర్ చేపట్టారు,దేశంలోనే తెలంగాణాను అభివృద్ధి పాతంలో నడిపించారు. తెలంగాణా ను నంబర్ వన్ స్థానంలో నిలపారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు చేయాలని, కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటాల కోసం గ్రామసభలు చేయడం తప్ప, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఇండియన్ లీగల్ ప్రొఫేషనల్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ గా జనపరెడ్డి గోపి కృష్ణ ఎన్నిక..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 21( మన వార్త ప్రతినిధి )**
కొత్తగూడెం :ఇండియన్ లీగల్ ప్రొఫేషనల్స్ అసోసియేషన్ (ఐ.యల్.పి.ఏ.) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నూతన కన్వీనర్ గా కొత్తగూడెం జిల్లా కోర్టు సినియర్ న్యాయవాది జనపరెడ్డి గోపి కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొత్తగూడెం పట్టణంలోని ఐ.యల్.పి.ఏ. జిల్లా కార్యాలయం లో కోర్ కమిటీ సమావేశంలో గోపి కృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం గోపి కృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు జిల్లా కన్వీనర్ భాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే ఐడియాలజీ ను ముందుకు తీస్కొనిపోవుటకు కృషి చేస్తానని, న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం కోసం రాజీలేని పోరాటాలు సంఘం తరుపున చేస్తానని తెలిపారు. గోపి కృష్ణ నియామకం పట్ల సినియర్ న్యాయవాదులు వి.వి. సుధాకర్ రావు, కోదుమూరి సత్యనారాయణ, యస్.విజయ భాస్కర్ రెడ్డి, ఎర్రపాటి కృష్ణ, నర్సింగోజు నరసిహచారి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# కార్పొరేటర్లు మరియు డివిజన్ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరావు కృష్ణారావు



**కూకట్పల్లి జనవరి 22 మన వార్త ప్రతినిధి**
ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కార్పొరేటర్ లు మరియు డివిజన్ అధ్యక్షులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా నాడు పార్టీ పాలనలో కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రజలకు ఎన్నో ఉపయోగపడే పనులు చేశామనీ ,ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించే విధంగా కార్పొరేటర్లు, నాయకులు చర్యలు తీసుకోవాలని కోరారు. బి ఆర్ ఎస్ పార్టీకి కార్యకర్తలే అండగా నిలుస్తున్నారని ఆ కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇందుకు కార్యకర్తకు ఏ సమస్య ఉన్న తనకు తెలియపరచాలని సూచించారు. ఇదే సమయంలో నాడు కెసిఆర్ హయాంలో కూకట్పల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని. నేడు కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న పరిణామాలను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. తిరిగి మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఇందుకు నాయకులు, కార్యకర్తలు కూడా తమ వంతు కృషి చేస్తూ పార్టీకి అండగా ఉంటూ కేసిఆర్ హయంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా. కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్. ఆవుల రవీందర్ రెడ్డి. పండాల సతీష్ గౌడ్. జూపల్లి సత్యనారాయణ.. సబియా గౌసుద్దీన్.. పగుడాల శిరీష బాబూరావు. మందడి శ్రీనివాసరావు. మహేశ్వరి శ్రీహరి. మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగడాల బాబురావు. మాధవరం రంగారావు. డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్బి క్షపతి శాకయ్య సురేష్ యాదవ్ అలయ్య. అంబటి శ్రీనివాస్ సీనియర్ నాయకులు సాయి బాబు చౌదరి.. శ్యామల రాజు రాములు.. మక్కల నరసింగరావు ప్రభాకర్ హరనాథ్న రేంద్ర గౌడ్. జంగయ్య సుధాకర్ రెడ్డి.. సుదర్శన్ రెడ్డి బొట్టు విష్ణు సత్యం ఎర్రబెల్లి సతీష్ రావు. రాజేష్ రాయ్. తిరుపతి జి.నరేష్. ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు లేని మల్టీ లెవెల్ మార్కెటింగ్ కంపెనీల మోసాల బారిన పడకండి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 21 ( మన వార్తా ప్రతినిధి )**మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలపై అలర్ట్ గా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు,హెర్బల్,హెల్త్ కేర్, ఇతర గృహోపకరణాల మార్కెటింగ్ పేరుతో కొత్త తరహా మోసాలు జరుగుతున్నాయని జిల్లా ఎస్పీ గారు మంగళవారం రోజున ఒక ప్రకటనను విడుదల చేశారు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఇస్తామని మళ్లీ మల్టీ లెవెల్ మార్కెటింగ్ (పిరమిడ్ మోసాలు) మళ్ళీ ప్రారంభమయ్యాయని అన్నారు. గొలుసుకట్టుగా అమాయకులను వల వేసి మోసం చేస్తున్నారని హెచ్చరిస్తున్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఈ విధమైన మోసాలకు కొంతమంది వ్యక్తులు పాల్పడుతున్నారని,అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తరహా మోసాల బారిన పడకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తతతో వ్యవహరించాలని కోరారు. విలాసవంతమైన వస్తువులిస్తామని,ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని,విదేశీ యాత్రలకు పంపుతామని,రకరకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి,ప్రజల నుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి,వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారు. ఇలాంటి స్కీం లలో తొలుత చేరిన తక్కువ మందికి లాభాలు చూపించి, మిగిలిన అందరి సొమ్ము కొల్లగొడతారని తెలిపారు. ఇలాంటి నూతన స్కీం ల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది. మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరనే విషయాన్ని గ్రహించాలని తెలిపారు. మనల్ని నమ్మించి,మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి,మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే మోసగాళ్ల పని అని తెలిపారు. కాబట్టి ఇలాంటి నేరాల పట్ల మొబైల్ ఫోన్లను చూసే మనకు ఫేస్బుక్ వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ఈ-మెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఇటువంటి కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగవద్దని తెలుప్పారు. తొందరపడి బాధలను,నష్టాలను కొని తెచ్చుకోవద్దన్నారు. ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ . సైబరక్రైమ్ . గవర్నమెంట్ . ఇన్ ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో ఫిర్యాదు చెయ్యాలని సూచించారు. సైబర్ మోసాల బారిన పడిన బాధితులు ఎంత త్వరగా ఫిర్యాదు చేయగలిగితే అంత త్వరగా వారు కోల్పోయిన నగదును తిరిగి పొందవచ్చని తెలిపారు.

# చెరుకు పంట దగ్ధం..



**జహీరాబాద్, జనవరి 21 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గం మొగుడం పల్లి మండలం ఇప్పేపల్లి గ్రామంలో చెరుకు పంట దగ్ధమైంది. ప్రమాద వశాత్తూ జరిగిన అగ్ని ప్రమాదంలో రైతులు బేగారి పెంటప్ప, బేగారి సుభాష్, బేగారి జైపాల్, యండి జబ్బార్, షఫీ, జమీర్, అమీర్, అశోక్ రెడ్డి తదితరుల చెరుకు తోటలు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను ఆర్పివేశారు.

## వసతి గృహాలను ఆకస్మిక తనికి నిర్వహించిన న్యాయమూర్తి జి.భానుమతి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 21( మన వార్త ప్రతినిధి )**
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మంగళవారం కొత్తగూడెంలోని నాలుగు వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కళాశాల బాలికల వసతిగృహము ఏ పవర్ హౌస్ బస్తీ, పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ ఏ పవర్ ఆఫ్ బస్తి, సింగరేణి ఉమెన్స్ కాలేజీ ఎదురుగా ఉన్న బీసీ బాలికల వసతి గృహము, ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహములను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు కల్పించాలని వార్డెన్స్ కు ఆదేశించారు. ఈ సందర్బంగ వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు. పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార మెనూ ను పరిశీలించి నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని హాస్టల్ వార్డెన్ కు తెలిపారు. ఈ నాలుగు హాస్టల్స్ లలో ఆహారపు మెనును, సమయపాలన పాటించని సిబ్బంది పట్ల న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేసారు. న్యాయమూర్తి తో పాటు డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు తనిఖీ లో పాల్గొన్నారు.

## న్యాయ వాదుల కబడ్డీ పోటీలో ' ఏ ' టీమ్ విజయం



**కరీంనగర్ జనవరి 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని న్యాయవాదుల కబడ్డీ పోటీలను కరీంనగర్ మొదటి అదనపు జిల్లా జడ్జి వెంకటేష్ ప్రారంభించారు. మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలోని కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఏ, బి, సి, డి టీమ్ లుగా ఏర్పడి పోటీలు జరుగగా ఫైనల్ లో డి టీమ్ పై ' ఏ ' టీమ్ విజయం సాధించింది. ఏ టీమ్ లో జి మల్లేశం, బెజ్జంకి శ్రీకాంత్, రామాంజనేయులు, గుడిపాటి సత్యం రెడ్డి బి శ్రీకాంత్ ,బలరాం నాయక్ , ఎం రజినీకాంత్ , కొత్త ప్రకాష్, లక్కం కిషోర్ చంద్ర ప్రకాష్ రెడ్డి ,షేక్ మజీద్, సిహెచ్ సురేందర్, ఈ వి కృష్ణ కే ఏ భాస్కర్ జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు పీవి రాజ్ కుమార్, బెతి మహేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. కబడ్డీ ఇన్చార్జి గా జి మల్లేశం వ్యవహరించారు. విజేతలను రిపబ్లిక్ డే రోజున జిల్లా జడ్జి బి ప్రతిమ బహుమతులను అందజేస్తారు.

## గ్రామ సభలో పాల్గొన్న టి పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు



**గజ్వేల్ జనవరి 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ లో మంగళవారం గ్రామసభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న టి పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం మరియు భూమిలేని నిరుపదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అలాగే రేషన్ కార్డు నమోదులో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా నేరుగా లబ్ధిదారులను గ్రామ సభ నిర్వహించి గ్రామ ప్రజల సమక్షంలోనే ఎంపిక చేయాలని నిర్ణయించింది అని అన్నారు గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకం శ్రీనివాస్, కుమ్మరి ఆనంద్,తో కలిసి పాల్గొన్న శ్రీకాంత్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఏదైతే హామీలు ఇచ్చిందో హామీలకు కట్టుబడి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు గత ప్రభుత్వంలో 10 సంవత్సరాలు గడిచిన ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు ఇచ్చిన 6 గ్యారంటీలలో ఒక్కొక్కటి నెరవేర్చుతున్నామన్నారు రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయని అన్నారు.

## అల్గోల్ చేరుకున్న పాత పంటల జాతర



**జహీరాబాద్, జనవరి 21 (మన వార్తా):** డీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 25వ పాత పంటల జాతరలో భాగంగా మంగళవారం జహీరాబాద్ మండలం అల్గోల్ గ్రామంలో నిర్వహించారు. అందంగా అలంకరించిన ఎడ్ల బండ్లలో చిరు ధాన్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా చిరు ధన్యాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. రసాయనాలతో పండించిన పంటలు తినడం వలన ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. అందుకు భిన్నంగా దక్కన్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా సేంద్రియ ఎరువులు వాడి పుష్టికరమైన పంటలు పండించి ప్రజలకు అందించడానికి డిడిఎస్ ఎంతో కృషి చేస్తుందని మహిళా సంఘాల సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో డిడిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంధ్య, సూపర్ వైజర్ నరసమ్మ, సిబ్బంది ఎర్రోళ్ల మాణిక్యం, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో అయ్యప్ప స్వామి గుడి విగ్రహ ప్రతిష్టకు బండి సంజయ్ కి ఆహ్వానం



**ఇల్లంతకుంట జనవరి: 21 (మన వార్త ప్రతినిధి)**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి శ్రీహరి హర పుత్ర అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఫిబ్రవరి 3,నుండి 7వరకు,నిర్వహించనున్నారు.విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలనీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు,ఇల్లంతకుంట మండల ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానపత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎర్రోజు సత్యం స్వామి,కట్టఎల్లారెడ్డి స్వామి,ఈదులరవీందర్ రెడ్డి స్వామి,రఘు స్వామి,చక్రధర్ రెడ్డి స్వామి,యాదగిరి స్వామి,బొల్లం వెంకటేష్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో ఐఎల్పిఏ క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా నిర్వహణ




ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ( ఐ ఎల్ పి ఏ ) క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఐఎల్పిఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్, సీనియర్ న్యాయవాదులు జనపరెడ్డి గోపికృష్ణ, పుప్పాల గోపీనాథ్, వి. నాగేశ్వరరావు, దంతాల ఆనంద్ ముఖ్య అతిథులుగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ లక్ష్యాలు న్యాయ వృత్తిలో ప్రామాణికతను పెంపొందించడమే కాకుండా, న్యాయవాదుల హక్కులను కాపాడుతూ వారి సమస్యలకు పరిష్కారం చూపించడం, అలాగే సామాజిక న్యాయం కోసం పాటుపడటమే అని తెలిపారు. ఐఎల్పిఏ ఒక శక్తివంతమైన వేదికగా నిలిచి, న్యాయవాదుల ఐకమత్యం, వృత్తిపరమైన విలువల పరిరక్షణ, సామాన్య ప్రజలకు న్యాయసేవలు మరింత అందుబాటులో ఉండేలా చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం న్యాయవాదుల ఐకమత్యానికి ప్రతీకగా నిలిచింది. వక్తలు ఐఎల్పిఏ విశ్వసించిన సిద్ధాంతాలు, మహాత్మా పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహానుభావుల సమానత్వ దృక్పథానికి అనుగుణంగా పనిచేయడం పట్ల గర్వం వ్యక్తం చేశారు. న్యాయ విద్యను ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు అందించి, వారిలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే ఐఎల్పిఏ ముఖ్య ఆదేశంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పలమల బాలకృష్ణ, టీ. ఉమా మహేష్, జనరల్ సెక్రటరీ కంపెల్లి ఉమా మహేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ కీర్తి కార్తీక్, నవీన్, కోతగూడెం బార్ అసోసియేషన్ సభ్యులు మరపాక రమేష్ కుమార్, వద్లకొండ హరీ ప్రసాద్, యాస యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.వక్తలు రాబోయే రోజుల్లో న్యాయవాదులు ఐఎల్పిఏలో చేరి సంస్థను మరింత బలపరచాలని పిలుపునిచ్చారు. ఓబీసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు ప్రోత్సాహం అందించడమే కాకుండా, అన్ని రంగాల్లోనూ వారి దృఢత్వాన్ని పెంపొందించడం ఐఎల్పిఏ ప్రధాన సంకల్పం అని తెలియజేశారు.ఈ కార్యక్రమం న్యాయవాదుల ఐకమత్యానికి, సామాజిక బాధ్యతకు ప్రేరణ కలిగించేలా నిలిచింది.

## వేములవాడ రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో చెక్కపల్లి పాఠశాల విద్యార్థుల కు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం




**వేములవాడ జనవరి 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో చెక్కపల్లి హై స్కూల్ విద్యార్థుల కు రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అని వేములవాడ రూరల్ ఎస్ ఐ మారుతీ తెలిపారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సీఐ. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల కు ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రత అవగాహన ఇప్పటి నుండి కలిగి ఉండాలి అనే ఉద్దేశ్యం తో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అని,మద్యం తాగి వాహనాలు నడపవద్దు అని, రాంగ్ రూట్ లో వాహనం నడపటం, ట్రిపుల్ రైడింగ్ చేయరాదు అని, రహదారి ప్రమాదాలతో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు అని, మైనర్ విద్యార్థులు ఎట్టి పరిస్థితి లో వాహనాలు నడపవద్దు అని వాహనాలు నడిపి ఏదైనా ప్రమాదం జరిగితే వారి తల్లి తండ్రులు కూడా చట్ట రీత్యా శిక్షార్హులు అవుతారు. అని తెలిపారు. ఈ కార్యక్రమం లో వేములవాడ రూరల్ మండల ఎం ఈ వో కిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

## బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామంలో హ మాలి కార్మికుల ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభల పోస్టర్ను విడుదల




**బోయిన్పల్లి మండలం జనవరి 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
ఈనెల 25వ తేదీన సంగారెడ్డి లో జరిగే రాష్ట్ర సిపిఎం పార్టీ నాలుగో మహాసభలను అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున తరలి వెళ్లి కార్మిక వర్గం సిపిఎం పార్టీ మహాసభలను విజయవంతం చేయాలని మండల సిపిఎం పార్టీ పక్షాన కార్మిక వర్గాలకు, కష్టజీవులకు, శ్రమజీవులకు, అలాగే రైతాంగానికి, శ్రామిక మహిళ లోకానికి పిలుపునివ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, మరియు రత్నంపేట గ్రామ హ మాలి కార్మికులు గడ్డి మహిపాల్, గడ్డి శ్రీధర్, కందారపు ప్రసాద్, చిలువేని రాజు, గడ్డి శ్రీకాంత్, ర్యాగల లచ్చయ్య, ఇటిక్యాల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్న ఉప్పల వెంకటేష్. పేద విద్యార్థి కి చదువుకు ఆర్థిక సాయం




**కల్వకుర్తి.జనవరి 21.మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జంగారెడ్డి పల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన శైలజ అనే అమ్మాయి బి ఎన్ రెడ్డి కృష్ణవేణి కాలేజీ ఎంపీసీ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న అమ్మాయి ఆర్థిక సమస్యలకు ఇబ్బంది అయిందని ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ యువ నాయకుడు మల్లేష్ ద్వారా తలకొండపల్లి జెడ్పిటిసి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి సమస్యను తీసుకపోవడం వల్ల వారు వెంటనే స్పందించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా శైలజ చదువు దూరం కాకూడదని చదువుకోవాలని అమ్మాయికి 25000 రూపాయలకాలేజ్ జమాన్యానికి తన ఆఫీసులో వెంకటేష్ గారి స్నేహితుడైన ఆంజనేయులు గౌడ్ ద్వారా అమ్మాయి చేతులకు చెక్కు అందించారు.ఈ కార్యక్రమంలో మల్లేష్ సంపత్ భాస్కర్ కొర్ర కృష్ణ బుచ్చిబాబు పవన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీజేపీ నాయకులు



**గజ్వేల్ జనవరి 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీజేపీ రాష్ట్ర నాయకుడు వెంకట రమణ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ బిజెపి కార్యకర్త బీనమైన కనకయ్య ఆత్మహత్య చేసుకోవడం జరిగిన విషయం తెలుసుకుని మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని,బీజేపీ పార్టీ క్రియాశీల కార్యకర్తను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు,సమస్యకి ఆత్మహత్య పరిష్కారం కాదని జీవితంలో కష్టాలని ఎదుర్కోవాలని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇటీవల యువత ఎక్కువగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు బాదని వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భాస్కర్ రెడ్డి, బారు అరవింద్, వ్యాస బట్టు వేణు, నోముల మహేందర్, జూలకంటి ప్రభాకర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

